
భైంసా : పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎస్పీ ప్రవీణ్ కుమార్


బాసర : వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి


భైంసా : ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్

# 80.34 శాతం పోలింగ్

- ముథోల్ నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు
- ఉదయం నుంచే బారులు తీరిన ప్రజలు

భైంసా, నవంబర్ 30 : ముథోల్ నియోజకవర్గంలో గురువారం 80.34 శాతం పోలింగ్ నమోదైంది. భైంసాలో పోలింగ్ ప్రశాంతం ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 5 గంటల వరకు ప్రశాంతంగా సాగింది. భైంసాలో పోలింగ్ బూత్‌లను బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి పరిశీలించారు. అంతేగాకుండా మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుంట ఏరియాలో ఈవీఎం మొరాయించింది. పోలీసులు ఎలాంటి ఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల అబ్జర్వర్ రవి రంజన్ కుమార్ విక్రమ్, ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ పోలింగ్ బూత్‌లను పరిశీలించారు.

**తానూర్‌లో..**

తానూర్, నవంబర్, 30 : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. గ్రామాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఆకట్టుకున్న మాడల్ పోలింగ్ కేంద్రం**

భైంసాటౌన్, నవంబర్ 30 : మండలంలోని మాటేగాం గ్రామంలో 97 పోలింగ్ కేంద్రాన్ని


భైంసా : క్యూలైన్‌లో ఓటర్లు

మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దారు. అందంగా అలంకరించి ముగ్గులు వేసి బెలూన్లతో స్వాగత తోరణాలు కట్టారు. వెల్‌కమ్ అంటూ ఓటర్లకు స్వాగతం పలుకుతూ కేంద్రాన్ని అందంగా అలంకరించారు. పోలింగ్ కేంద్రం వెలుపల కాదు లోపల కూడా అందంగా తీర్చిదిద్దారు. తాగునీరు, వైద్యం, వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు. అందంగా తయారు చేసిన పోలింగ్ కేంద్రాన్ని చూసి ఓటర్లు కొత్త అనుభూతిని పొందారు.

**కుంటాలలో..**

కుంటాల, నవంబర్, 30: మండలంలోని పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రజలు భారీ ఎత్తున క్యూలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు పడకంటి రమాదేవి అందకూర్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత భారీ బందోబస్తుతో ఈవీఎంలను ముథోల్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించనున్నట్లు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎజాజ్ ఖాన్ తెలిపారు.

**బాసరలో..**

బాసర, నవంబర్ 30 : బాసర పోలింగ్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. ఉదయం పూట మందకొడిగా సాగిన మధ్యాహ్నం నుంచి ఓటర్ల తాకిడి పుంజుకుంది. వృద్ధులు సైతం ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. బాసరతో పాటు మండలంలోని ఓని, సావర్గాం, కిర్గుల్(కే), కిర్గుల్(బీ), దోడాపూర్, బిద్రెల్లి, లాబ్ధి గ్రామాల్లో యువతీ యువకులు, మహిళలు, పురుషులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నూతన ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాసరలో పోలింగ్


భైంసా : పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి


బాసర : ఓటు వేసేందుకు బారులు తీరిన జనం

బూత్‌లను బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి పరిశీలించారు. పోలింగ్ శాతాన్ని అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వవద్దని సూచించారు.

**కుభీర్‌లో..**

కుభీర్, నవంబర్ 30 : కుభీర్‌లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జడ్పీటీసీ చౌహాన్ అల్కాతాయి డోడర్న రాంనాయక్ తండాలో, ఎంపీపీ తూంలక్ష్మి, బీఆర్ఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి తూం రాజేశ్వర్ మండలంలోని పార్డి(బీ)లో, బీఆర్ఎస్ నేత కిరణ్ కొమ్రెవార్ నిగ్వలో, కుభీర్ మేజర్ సర్పంచ్ పానాజీ మీరా, వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, ఉద్యమ నాయకుడు పుప్పాల పీరాజీ దంపతులు, మార్కెట్ చైర్మన్ కందూరి సంతోష్ కుభీర్‌లో, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్ సాంవ్లిలో, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దత్తుగౌడ్ సాంగ్విలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ముథోల్‌లో..**

ముథోల్, నవంబర్, 30 : ముథోల్ మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో సీఐ వినోద్ బందోబస్తు చేపట్టారు. 80.34 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోమల్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో 2,49,554 మంది ఓటర్లు ఉండగా 2,00,486 ఓట్లు పోల్ అయినట్లు వివరించారు.


కుంటాల : మెదన్‌పూర్‌లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న గ్రామస్తులు


కుభీర్ : పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


కుభీర్ : నిగ్వలో ఓటు హక్కు వినియోగించుకున్న కిరణ్ కొమ్రెవార్ దంపతులు


ముథోల్ : ఓటు కోసం బారులు తీరిన ప్రజలు


తానూర్ : అంధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్తున్న మనుమడు